## బడుగు, బలహీన వర్గాలకు అండగా బిసి ఐక్యతభవన్ ఉండాలి

### మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య



**కావలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** బిసి ఐక్యతభవన్ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య తెలిపారు. కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలో నూతనంగా బిసి ఐక్యతభవన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యలయం ప్రారంభోత్సవం తన చేతులమీదుగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. బిసి ఐక్యతభవన్ నాయకులు బడుగు, బలహీన వర్గాలకి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి పాటుపడేలా తీర్చిదిద్దాలన్నారు. రాజ్యాధికారంకోసం బిసి లందరూ ఐకమత్యంగా కలిసిమెలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పదవులు, రాజ్యాధికారం బిసిలకు ఎవ్వరూ ఇవ్వరని, ఎవరికి వారు స్వయంకృషితో పోరాటాలుచేసి సాధించుకోవాలన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎవరి అండదండలు లేకుండా స్వయంకృషితో అయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కావలిలో బిసి ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. నాయకత్వం వహించేవారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండాలన్నారు. బిసి సమస్యలపై పోరాడి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు మాట్లాడుతూ కాలేజీలో చదువుకునే రోజుల్లో బిసి స్నేహితులతో కలిసి మెలిసి పెరిగామన్నారు. బిసిలు కూడా ఉద్యోగం, రాజకీయాల్లో ఎదగాలన్నారు. బిసి ఐక్యత భవన్‌కు పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటానన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు దాసరి శివాజి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిలు కలిసి పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునన్నారు. దీనికోసం అందరూ కలిసి పోరాటాలు చేయాలన్నారు. తాము పూర్తిగా మద్దతు నిస్తామన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలిలో బిసి ఐక్యత భవన్ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికోసం పోరాటాలు చేయాలన్నారు. బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ బిసిల కోసం బిసి ఐక్యతభవన్ ఏర్పాటు చేశామన్నారు. బిసిలు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. రాజ్యాధికారంకోసం బిసిలందరూ ఏకం కావాలన్నారు. అప్పుడే రాజ్యాధికారం వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తొలుత కావలి ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడినుండి మేళతాళాలతో ఐక్యత భవన్ వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజి, బిసి ఐక్యతభవన్ గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు, ప్రధానకార్యదర్శి చిన్ని వరప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు ఆవులమంద శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసులు, కోదండపాణి, రమేష్, మధు, బిసి ఉద్యోగనేతలు వివిధ రాజకీయపార్టీల నేతలు తరలివచ్చి పాల్గొన్నారు.

## పురుగులమందు సేవించిన వ్యక్తి మృతి

**కావలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** కావలి పట్టణ సమీపంలోని చౌదరిపాళెంకు చెందిన కోడెల సాయికార్తీక్ (26) చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. కావలి రూరల్ ఎస్ఐ బాలకృష్ణ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. చౌదరిపాళెంకు చెందిన కోడెల సాయికార్తీక్‌కు ఆదిలక్ష్మికి వివాహమై ఏడాదైంది. ఈ దంపతులకు నెల వయసు కలిగిన బాబు ఉన్నాడు. డెలివరికోసం పుట్టింటికి వెళ్లింది. వెంటనే చౌదరిపాళెంకు రమ్మని భర్త చెప్పాడని తాను రెండునెలల తర్వాత వస్తానని భార్య చెప్పడంతో మనస్తాపానికి గురైన సాయి కార్తీక్ ఈ నెల 8వ తేది పురుగు మందు సేవించాడు. నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ టిడిపి నేత వెంపులూరు పులయ్య గౌడ్ మృతి



**పొదలకూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు, పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాపూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, జిల్లా బిసి సంఘం వైస్ చైర్మన్, అప్పటి రాజకీయాల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైట్ హాండ్ వెంపులూరు పుల్లయ్య మృతి చెందారు. కుమారుల సమాచారం మేరకు తమ తండ్రి అనారోగ్యంతో కొద్ది రోజులుగా బాధపడుతున్నారని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు, తిరుపతి ఆసుపత్రిల్లో వైద్యం చేయించామని తెలిపారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మధ్యాహ్నం ఆయన స్వగృహంలో మృతి చెందారని తెలిపారు. పుల్లయ్య గౌడ్ మృతితో కుటుంబ సభ్యులు, మర్రిపల్లి గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## తుఫాన్ వల్ల జాగ్రత్తలు అప్రమత్తంగా ఉండాలి - ఆర్డివో వంశీకృష్ణ



**విడవలూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండలం ఊటుకూరు తుఫాన్ షెల్టర్‌ను కావలి ఆర్డివో వంశీకృష్ణ ఆదివారం పరిశీలన చేశారు. తుఫాన్ హెచ్చరికలో భాగంగా తీర ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి కావాల్సిన సదుపాయాలు మండల అధికారులు చూడాలని ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని సమాచారం అందించాలన్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ, వీర్ఓలు ఉన్నారు.

## తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

**గుడ్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈనెల 16వ తేదీ వరకు భారీ తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడ్లూరు ఎస్సై వెంకటరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రాకుండా ఇళ్లలోనే ఉండాలని, మీకు ఏదైనా సహాయం కావాలంటే కంట్రోల్ నెంబరు 8121027604 సంప్రదించాలని తెలియజేశారు.

## తుఫాను ముందస్తు చర్యలకోసం ప్రత్యేకాదికారుల నియామకం

**బిట్రగుంట, అక్టోబర్13, ప్రభాతవార్తః** జిల్లాకు తుఫాను, బారీవర్షాలు ముప్పు రానున్న మూడురోజుల నేపద్యంలో మండలంలో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ఉత్తర్వులమేరకు 16గ్రామ సచివాలయాల పరిదిలో మండల ప్రత్యేకాదికారుల్ని నియమించినట్లు ఎంపిడిఒ పి సుబ్రమణ్య తెలిపారు. ఆయా సచివాలయాల పరిదిలో పంచాయతి కార్యదర్శులకు విదిగ గ్రామాల్లోనేవుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండ ప్రత్యేకాదికారులతోసహకరించాల్సిందిగ ఉత్తర్వులలో పేర్కొన్నారు. తీరప్రాంతాల్లో అంతట అప్రమత్తంఃమండలంలోని తీరప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులమేరకు వాతావరణశాఖ హెచ్చరికల నేపద్యంలో మండలంలోని తీరప్రాంతాల్లో మత్యకారులు చేపలవేటకు వెళ్ళొద్దని టాంటాండ్వార తెలియజేస్తున్నట్లు తహసిల్దార్ సురేష్ కుమార్ తెలిపాడు. అవసరమైతే ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొ నేందుకు అదికార యంత్రాంగం సన్నద్ధంగ వుండాలని ఆయన ఆదేశించారు.

## రామాలయ ద్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం

**బిట్రగుంట, అక్టోబర్13, ప్రభాతవార్తః** బోగోలు మేజర్‌పంచాయతిలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో ఈనెల 16వతేదీన శీతాలక్ష్మణహనుమద్‌సమేతశ్రీకోదండరామస్వామి దేవస్థానంలో నూతన ద్వజస్థంబ నవగ్రహ ప్రతిష్ట సందర్బంగ ఆదివారం అంకురార్పణ కార్యక్రమం శాస్త్రోక్తకంగ నిర్వహించారు. పిఎస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో నిర్మితమైన శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో నూతన ద్వజస్థంబం, నవగ్రహాల ప్రతిష్టకార్యక్రమం నిర్వహించేందుకు మూడురోజులపాటు ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహింస్తున్నట్లు నిర్వాహకులు పిఎస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్‌చైర్మన్ ఆలయ వ్యవస్తాపకులు పసుపులేటి సుధాకర్‌రావుదంపతులు తెలిపారు. ఈకార్యక్రమాలలో భక్తులు విరివిగ పాల్గొని భగవంతుల కృపకుపాత్రులు కాగలరని విజ్ఞప్తిచేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ డ్రైవర్ మృతి

**ఉలవపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో లారీడ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మిరపకాయల లోడుతో వరంగల్ నుండి తమిళనాడుకి బయలుదేరిన లారీ కొల్లూరుపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద లారీ డ్రైవర్ లారీని ఆపి మిరపకాయల బస్తాలకి కట్టిన తాడు సరిచేసుకునే క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం గుద్దడంతో లారీ డ్రైవర్‌కి తీవ్ర రక్తగాయమైంది. దీంతో 108లో ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఒంగోలు రిమ్స్‌లో చనిపోగా సదరు రోడ్డు ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు. మృతుడు తమిళనాడు రాష్ట్రానికి చెందిన మురుగన్‌గా గుర్తించారు.

## ఘనంగా దసరా వేడుకలు



**మనుబోలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** మండలంలో శనివారం విజ యదశమి ఆయుధాల పూజ ఘనంగా జరుపుకు న్నారు. ప్రతి ఏటా దసరాకు ఎక్కడా లేని ప్రాముఖ్యత ఉంది. శనివారం 6 నుండి ఆదివారం ఉదయం 6గంటల వరకు దసరా ఆయుధాల పూజ జరుపు కున్నారు. ఈ సారి శనివారం విజయదశ మి రావడం పెద్ద సంకటంగా మారింది. విజయదశమి రోజు మాంసాహార ప్రియులకు ఎక్కడా లేని ఆనందానిస్తుంది. ఇందకు భిన్నంగా శనివారం దసరా రావడం, మాంసం అమ్మకాలు గణనీయంగా తగ్గిపో యాయి. శనివారం మాంసం తినడం చాలా మంది నిష్టగా ఉంటారు. ఈ ప్రయత్నంలో చికెన్, మటన్ అమ్మకాలు జరగలేదు. ఆదివారం చాలా మంది శనివారానికి బదులుగా చికెన్, మటన్ కొని భుజించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోదండరామపురం దేవాంగుల వీధి మహిళా మండలి మనుబోలు గ్రామంలో విద్యుత్ దీపాల అలంకరణతో దసరా వేడుకలు ముగింపు దశకు వచ్చేశాయి. మండలంలోని అక్కంపేట గ్రామంలో నారపరెడ్డి సీతారామిరెడ్డి మెమోరియల్ హైస్కూల్లో శనివారం విజయదశమిని పురస్కరించుకుని ఆయుధాల పూజ ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయుధాల పూజ నిర్వహించారు. ఆయన అనుచ రులు దండు అమర్‌నాథ్‌రెడ్డి, అంబటి శ్రీనివాసులురెడ్డి, అంబటి శేషురెడ్డి, చిల్లకూరు వెంకురెడ్డి, చిల్లకూరు అనిల్‌కుమార్, పోతిగుంట షబ్బీర్ పాల్గొన్నారు.

## గ్రంధాలయాల్లో చదవడం మాకు ఇష్టం కార్యక్రమం



**ఉలవపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఆదివారం గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహిం చారు. అదే విధంగా ఉలవపాడు శాఖా గ్రంధాలయానికి అనుబంధమైనటువంటి చాకిచెర్ల బుక్ డిపాజిట్ సెంటర్లో లైబ్రేరియన్ రాణమ్మ ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాల్గొని వివిద రకాల నీతి కథల పుస్తకాలు చదివించడం జరిగింది. ఈ పుస్తకాల చదవడం వలన మంచి భావనలు నాలెడ్జ్ పెరుగుతుందని తల్లిదండ్రులు పిల్లలను గ్రంధాలయానికి పంపించడం వలన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రంధాలయ పాలకుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలకుడు డి.కోటేశ్వరరావు, చాకిచెర్ల బుక్ డిపో లైబ్రేరియన్ రాణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి వితరణ




**బిట్రగుంట, అక్టోబర్13, ప్రభాతవార్తః** మండలం ముంగమూరు ఆదరణ కేంద్రానికి ఆదివారం నాగులవరం గ్రామానికి చెందిన కాండ్ర సతీష్‌నాయుడు 20వేల రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువులు వితరణగ అందజేశారని ఆదరణకేంద్ర డైరెక్టర్ కె సింహాద్రిరావు తెలిపాడు, గత మూడు సంవత్సరాలుగ ఇచ్చిన హామీప్రకారం క్రమంతప్పకుండ అందించడమే కాకుండ ఆదరణకేంద్రంలో సురక్షిత త్రాగునీటి సదుపాయం కూడా కల్పించారని ఈసందర్బంగ దాతకు కృతగ్నతలు తెలిపాడు.

## మామిడి మొక్కలు పంపిణి



**బిట్రగుంట, అక్టోబర్13, ప్రభాతవార్తః** బోగోలు మేజర్ పంచాయతికి చెందిన రిటైర్ రైల్వే ఉద్యోగి పరిమి శీతారామయ్య అధికదిగుబడులిచ్చేషుమారు 250మామిడి మొక్కల్ని ఆదివారం పంపిణిచేశారు. ప్రతి ఏడాది పండ్ల మొక్కలు ,సేవా కార్యక్రమాలలో విరివిగ చేపట్టే శీతారామయ్య దాతృత్వాన్ని పలువురు ప్రశంశించారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు మొక్కలను నాటడమేకాదు వాటి సంరక్షణ భాద్యతగ తీసుకొని తద్వార ఉపాదిపొందాలని ఆయన ఆకాంక్షించారు.

## అనాదమృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన సంయుక్తసేవాసంస్థ



**కావలి, రూరల్, అక్టోబర్13, ప్రభాతవార్తః** కావలి రూరల్‌మండలం అన్నగారిపాళెం పంచియతి నడిం పల్లి గ్రామానికి చెందిన అనాదైన కట్లగుంట సాయి రామ్‌రెడ్డి (76) కి సంయుక్త సేవాసంస్థ సభ్యులైన డాక్టర్ నళినిపద్మ, తన్నీరు రవికుమార్, అళహరి రామకృష్ణ, వేమూరు సురేష్‌బాబు, సిద్దార్ధ మణికంఠ, జి లిఖితల సహకారంతో నడింపల్లి గ్రామ నివాసి నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి పెను బాపల వెంకటేశ్వర్లు సమక్షంలో ఆదివారం అంత్యక్రి యలు నిర్వహించారు. ఈసందర్బంగ సంయుక్తసేవాసంస్థ వ్యవస్తాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. నడింపల్లి గ్రామంలో సాయిరాంరెడ్డి అనేవృద్దుడు మృతిచెందాడని అతని అంత్యక్రియలకు సంయక్తసేవాసంస్తద్వార సహాయం చేయమనిఅన్నగారిపాళెం పంచాయతి కార్యదర్శి షేక్ అబ్దుల్‌సమద్ కోరారని తెలిపాడు. సాయిరాంరెడ్డి గురించి తమయొక్క సంస్త సభ్యులకు తెలుపగ వారు సహాయ సహకారాలు అందించారని చెప్పారు. ఈసందర్బంగ అంత్యక్రియలకు సహకరించిన సంస్త సభ్యులకు ధన్య వాదాలు తెలిపారు. ఈఅంత్యక్రియలలో నడింపల్లి గ్రామస్తులు వెంకయ్య, రమణ ,రామకృష్ణ ,రామారావు, సీను, నరసింగరావు, నగేష్, దను, మరియు సంయుక్తసేవాసంస్థ ద్వార అఫీస్‌కేర్ అంబులెన్స్ సర్వీస్ వారు పాల్గొన్నారు.

## ఏపీపీడీఈ నూతన కార్యవర్గ నియామకం




**నెల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నగరంలోని మాగుంట లేఅవుట్ లో ఉన్న కింగ్స్ కోటి గెస్ట్ ఇన్‌లో జరిగాయి. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా డీటీ వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పి.దామోదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాంప్రసాద్, షేక్ జమీలు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర కార్యదర్శి ఏకేవీ శేషారెడ్డి, డిస్కం కార్యదర్శి ఎం.చంద్రశేఖరం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికలతో పాటు నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, ఆత్మకూరు, కావలి డివిజన్ల నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లాలోని ఉద్యోగుల సమస్యల గురించి నూతన కార్యవర్గం చర్చించుకుంది.

## మోటారు సైక్లిస్ట్‌కి గాయాలు



**ఉలవపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ఆదివారం ఉదయం 10గంటలకు సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన మోటారు సైకిల్ నడుపుతున్న వ్యక్తి ఉలవపాడు సౌత్ బైపాస్ వద్ద కావలి వైపు వెళ్ల కారు ఢీకొట్టడంతో వ్యక్తికి గాయా లయ్యాయి. దీంతో 108 సిబ్బంది కావలి గవర్నమెంట్ ఆసు పత్రికి తరలించారు. సదరు దెబ్బలు తగిలిన వ్యక్తి గౌరవరము గ్రామంలో ఒక గుడి పూజారి అని తెలిసింది. ఇతని స్వగ్రామం కారంచేడు.

## కిడ్నీ సమస్యలపై అప్రమత్తత అవసరం



**నెల్లూరు, అక్టోబరు13 ప్రభాతవార్త-విద్య** కిడ్నీ వ్యాధులపట్ల ప్రజలకు అప్రమత్తత అవసరమని కిమ్స్ హాస్పిటల్ యూరాలజీ డాక్టర్ సురేష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక ఏసీసుబ్బారెడ్డిక్రీడా ప్రాంగణంలో వికేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 50,60 సంవత్సరాల వారికి ఎక్కువగా కిడ్నీ వ్యాది వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మహిళలల్లో దగ్గినా, తుమ్మిన సమయాల్లో మూత్రం వస్తున్నా, మగవాళ్లకు గాలిబ్లాడర్ లో చాలాకాలంగా మంటగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అలాగే పిఎస్ఏ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్‌ను వాకర్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు డివి.సుబ్బరాజు, కార్యదర్శి స్వర్ణ రమేష్‌బాబు, కోశాధికారి జయదేవ్, సభ్యులు ఆరి ప్రసాద్, చింతల అమరేంద్రరెడ్డి, రాఘవేంద్రశెట్టి, అంకిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, చంద్రమోహన్, సుబ్బరాజు, నారాయణరావు, తదితరులు పాలొ ్గన్నారు.

## అంబేత్కర్ బుద్దవిహార్‌నందు ద్దమ్మచక్ర పరివర్తనాదిన్ వేడుకలు

**కావలిరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్తః** కావలి పట్టణం అంబేత్కర్ నగర్‌లోని అంబేత్కర్ బుద్దవిహార్‌నందు ద్దమ్మ చక్రపరివర్తనాదిన్ వేడుకలు ఆదివారం ఘనంగ నిర్వహించారు. ప్లజెండాలతో , పంచశీల జండాలతో ర్యాలి నిర్వ హించి అనంతరం బుద్ద ద్దమ్మ ,సంఘవందనం, అనంతరం ద్దమ్మ ప్రవచనం తెలిపారు. బౌదాచార్య సంఘజ్యోతి ప్రవచనం బాబాసాహేబ్ అంబేత్కర్ లక్షమందితో బౌద్దాన్ని నాగపూర్‌లో తీసుకున్నరోజు ద్దమ్ముచక్ర పరివర్తనా దినంగ నవయన బౌద్దులు జరుపుకునే పండుగేనని తెలిపారు. సంఘ ప్రవచనం గురించి జయప్రకాష్‌ద్దమ్ముచక్ర పరివర్తన దిన్ విశిష్టతను గురించి ప్రభోదిం చారు. ఈకార్యక్రమంలో పలువురు వక్తలు బిసిఎఫ్ కుడారి మస్తాన్, జెఎసి అంబటి కొండ ల్‌రావు, ఆంజనేయులు, డాక్టర్ శివప్రసాద్, సింహాద్రి, అరవ రాయప్ప, జి శ్రీనివాసులుబౌద్ద్, పాలేటి రవీంద్రబోది కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రభాకర్‌కుటుంభ సభ్యులు పాలేటి ప్రణయ, జనప్రకాషిణి ,రవీంద్ర, డాక్టర్ మాలకొ ండయ్య, చక్కారవి, డి మాల్యాద్రి, మాల మహానాడు జెఎసి చైర్మన్ దేవిప్రసాద్, మాలమహానాడు మహిళ చైర్మన్ మంచా మల్లీశ్వరి, మాలమహానాడు ఉద్యోగసంఘం అశోక్‌బాబు ,సిద్దాంతాల కొండల్‌రావు, కంచర్ల చిట్టిబాబు, బి వెంకటేష్, మాలమహానాడు వర్కింగ్ చైర్మన్ పందు అశోక్‌లు పాల్గొని ద్దమ్ముచక్ర పరివర్తనాదిన్ విశిష్టతగూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో బౌద్దవిహార్ సభ్యులు విద్యార్దులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబ మృతికి సిపియం సంతాపం

**కావలిరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్తః** ఉపా చట్టంకింద పది సంవత్సరాల జైలుజీవితం నాగపూర్ జైల్లో గడిపిన డిల్లి యూనివర్శిటిలో ప్రొఫెసర్ అయిన సాయిబాబ హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో మృతి చెందడం విచారకరమని సిపియం సీనియర్ నాయకులు టి మాల్యాద్రి తెలిపాడు ఈసందర్బంగ ఆదివారం ఆయన మాట్లాడారు. సాయిబాబ చేయని నేరానికి పది సంవత్సరాలు కేంద్ర బిజెపి ప్రభుత్వం మేధావిని జైల్లోపెట్టారని అన్నారు ఇంకా కొద్దికాలం ప్రొఫెసర్‌గ జీవితం సాగించవలసిన మేధావిని పొట్టన పెట్టుకున్నారని విచారంవ్యక్తంచేశాడు. గతంలో స్టెయిన్‌స్వామిని కూడాజైల్లో పెట్టి ఆయన మృతికి కేంద్ర ప్రభుత్వం కారకులయ్యారని అన్నారు. ఈ ప్రభుత్వ హత్యలను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు ముక్తఖంఠంతో ఖండించవలెనని తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రఘాడ సంతాపం తెలిపారు.

## సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసరవస్తువులు



**కావలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** కావలి పట్టణం తుఫాన్ నగర్‌లోని సం యుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఆది వారం నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు యంవియన్ ప్రసాదరావు, షేక్ ఖాదర్‌బాషాలు మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా పేద పిల్లలను సంరక్షించడం ఎంతైనా అభినందనీయమన్నారు. విద్యార్థులు ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పిల్లల్ని దత్తత తీసుకుని సహాయం చేస్తున్న దాతలను అభి నందించారు. సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్రప్రసాద్, రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్, డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్‌కుమార్, డాక్టర్ టి మాధవిలత దంపతులకు, డాక్టర్ పి పద్మజ, డాక్టర్ పార్థసారథి రాజు, డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ కె.ఝాన్సి దంపతులకు, యం నితిన్‌కుమార్, నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన చల్లా



వింజమూరు, అక్టోబర్13ప్రభాతవార్త: వింజమూ రు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చల్లా మా ల్యాద్రి తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తమ వంతు సాయంగా మాల్యాద్రి వాటర్ ప్లాం ట్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మా ల్యాద్రిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామంలోని మరికొందరు సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈకార యక్రమంలో గ్రామస్తులు పిపి నర్శింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామంలో సీఐ సుధాకర్‌రెడ్డి పర్యటించి 13,14,15వ తేదీల్లో వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక సూచనలు ఇవ్వడం వల్ల ముందస్తుగా సీఐ సుధాకర్‌రెడ్డి కుడితిపాలెం ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇచ్చారు. మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని చెప్పారు. గ్రామంలోని ఫ్లడ్ బ్యాంకులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమలో గ్రామ సర్పంచ్ నాయుడు, సురేష్, గ్రామస్తులు బెజవాడ సుధాకర్‌రెడ్డి, ఆమరి సుధాకర్, అప్పాని రమణయ్య లు ఉన్నారు.

## బాలింతపై అత్యాచారయత్నం

**మనుబోలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త** మండలంలోని అక్కంపేట శ్రీరామ్ నగర్ కాలనీలో శనివారం రాత్రి ఆదివారం తెల్లవారుజామున బాలింతపై అత్యాచారం చేసినట్లు సమాచారం. నిందితుడు మందా పోలయ్యను బీట్ పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. మందా పోలయ్యపైన లైంగికదాడి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్వపరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని అక్కంపేట శ్రీరామ్ నగర్ కాలనీలో దసరా సందర్భంగా రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ల మందా పోలయ్య ఆటో డ్రైవర్ మోటారు సైకిళ్లలో ఉన్న ఐదు మద్యం సీసాలను దొంగిలించినట్లు సమాచారం. వీటిని తీసుకుని తన స్నేహితుడు శ్రీనివాసులును చెరువులో ఖాళీ స్థలంలో రాత్రి 12గంటల వరకు మద్యం సేవించారు. పీకలదాక మద్యం తాగిన శ్రీనివాసులు చెరువులోనే మత్తులో తూలిపడిపోయాడు. పోలయ్య ఇది గమనించి నేరుగా శ్రీనివాసులు ఇంటికి వచ్చి నిద్రలో ఉన్న బాలింత అయిన అతని భార్యపై లైంగిక దాడికి పాల్పడినట్లు సమాచారం. దిండును ఆమె ముఖానికి అదిమి అత్యాచారం చేయబోయాడని, ఆమె కేకలు వేయడంతో చుట్టు పక్కల గిరిజనులు వచ్చి పోలయ్యను పట్టుకుని అదే సమయంలో బీట్‌లో ఉన్న పోలీసులకు అప్పగించారు. పోలీసులు స్టేషన్‌కు తరలించి ఆదివారం కేసు నమోదు చేశారు. మందా పోలయ్య మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అని, ఈ ఘటన జరగడంతో శ్రీరామ్ నగర్ కాలనీలో మహిళలు బెంబేలెత్తిపోయారు. ఆటో తోలుకుంటూ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్న పోలయ్య ఇలా చేయడం పట్ల పలువురు ఖండించారు. ఎస్సై రాకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

